https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 342 తెలంగాణ ఆదివారం 22-05 - 2025 ఎడిటర్: మాడురి శ్రీరామ్ పేజీలు : 8 వెల రూ.3/-

## సిద్దిపేటకు రాముడు హరీశ్ రావే

- చిన్న జీయర్ స్వామి



సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధిః మే 21

సిద్దిపేట గర్వించదగ్గ నాయకుడు హరీశ్ రావు అని, ఈ ప్రాంతానికి రాముడు ఆయనే అని చిన్నజీయర్ స్వామి కొనియాడారు. సిద్దిపేటలోని వేంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటకు ఒక సమరక్షకునిగా హరీశ్ ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని కొనియాడారు. ఎన్నికల వేళ హరీశ్ రావు తిరగనవసరం లేదు.. మీ ఇంటి బిడ్డను మీరే గెలిపించుకుంటారని అన్నారు. ప్రతి ఇంట్లో ఒక బిడ్డగా ఎదగడం అందరికి సాధ్యం కాదన్నారు. హరీశ్ రావు నాయకత్వంలో సిద్దిపేట మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చిన్నజీయర్ స్వామి చెప్పారు.



# రాజీవ్‌ను ఎన్నటికీ మరువలేం

- 18 ఏండ్ల యువతకు ఓటు హక్కు కల్పించారు
- ఆర్థిక సంస్కరణలతో బలమైన దేశంగా మార్చారు
- ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో కృషి
- అంబేద్కర్ సచివాలయం వద్ద ఘనంగా రాజీవ్ వర్ధంతి
- ఉద్వేగంగా ప్రసంగించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. 2లో



## తొలి 9000 హెచ్‌పీ లోకోమోటివ్ ఇంజన్.. జాతికి అంకితం చేయనున్న మోదీ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి తన స్వరాష్ట్రమైన గుజరాత్‌లో పర్యటించనున్నారు. మే 26,27 తేదీల్లో దహొద్, కచ్, గాంధీనగర్ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.కచ్ జిల్లా భుజ్‌లోని మీర్జాపూర్ రోడ్డులో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం ఆయన ప్రఖ్యాత మాతా ఆశాపుర టెంపుల్‌ను దర్శిస్తారు.



## ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ ధ్యేయం

పెహల్గాం ఘటన తర్వాత దేశ ప్రజల్లో చాలా మార్పు

- యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు
- ఉగ్రవాద శిబిరాల ధ్వంసం..
- ప్రపంచానికి తెలిసిన దేశ సైనిక సత్తా
- కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ : –ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.



## బలూచ్ బాంబ్ దాడిపై పాక్ ఆరోపణలు.. తోసిపుచ్చిన భారత్

న్యూఢిల్లీ: బలూచిస్థాన్‌లో స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో ప్రమేయం ఉందన్న పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది.



## రాహుల్ గాంధీ ఎమోషనల్ ట్వీట్

హైదరాబాద్: దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని వీర్‌భూమిలో ఆయన సమాధి వద్ద రాహుల్ గాంధీ పుష్పగుచ్ఛాలు ఉండి నివాళులర్పించారు. 2లో

## ఆపరేషన్ కగార్.. భద్రత బలగాల నెక్ట్స్ టార్గెట్ అతడేనా?

- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి
- మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి
- భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు
- మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర ప్రభుత్వం
- 2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తామన్న అమిత్ షా



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. 2లో

# దళపతి.. ఎన్‌కౌంటర్

మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు?

- 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు మృతి
- ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- 55 గంటలపాటు కొనసాగిన ఎదురుకాల్పులు
- కేశవరావుపై ₹1.5 కోట్ల రివార్డు
- వివరాలు వెల్లడించని పోలీసు అధికారులు
- ధ్రువీకరించని మావోయిస్టులు



## ఆధ్యాత్మిక సౌరభాలకు కేరాఫ్ సిద్దిపేట

- చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు సిద్దిపేటపై ఉండాలి
- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- సిద్దిపేటలో వైభవంగా వేంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవ వేడుకలు 9లో



సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి మే21:

ఆధ్యాత్మిక సౌరభాలకు కేరాఫ్ సిద్దిపేట అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కొనియాడారు. సిద్దిపేటలోని వేంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే : రేవంత్

హైదరాబాద్ : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు.. రాజీవ్?గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు



చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు.

అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని%ూ% అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.

రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ%ూ% రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# తొలి 9000 హెచ్‌పీ లోకోమోటివ్ ఇంజన్.. జాతికి అంకితం చేయనున్న మోదీ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి తన స్వరాష్ట్రమైన గుజరాత్‌లో పర్యటించనున్నారు. మే 26,27 తేదీల్లో దహోద్, కచ్, గాంధీనగర్ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.కచ్ జిల్లా భుజ్‌లోని మీర్జాపూర్ రోడ్డులో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం ఆయన ప్రఖ్యాత మాతా ఆశాపుర టెంపుల్‌ను దర్శిస్తారు. దహోద్‌లోని రైల్వే ప్రొడక్షన్ యూనిట్‌లో తొలి 9000 హెచ్‌పీ లోకోమోటివ్ ఇంజన్‌ను ప్రారంభిస్తారు. రూ.20,000 కోట్లతో ఈ ప్రొడక్షన్ యూనిట్‌ను నిర్మించారు.రాబోయే పదేళ్లలో 1,200 ఇంజన్ల తయారీపబ్లిక్, ప్రైవేట్ సెక్టార్ భాగస్వామ్యం కింద ఏర్పాటు చేసిన ఈ రైల్వే ప్రాజెక్ట్ రాబోయే పదేళ్లలో 1,200 ఇంజన్లు తయారు చేయనుంది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా వీటిని ఎగుమతి చేస్తారు. త్వరలోనే 100 శాతం 'మేక్ ఇన్ ఇండియా' ఇనిషియేటివ్‌గా ఈ లోకోమోటివ్ ఇంజన్లు తయారు కానున్నాయి.ప్రత్యేకతలుఈ ఇంజన్‌లలో కీలక ఫీచర్లలో ప్రధానమైనది సరకు రవాణా సామర్థ్యం. 4,600 టన్నుల బరువైన కార్గోను ఈ ఇంజన్ తీసుకువెళ్తుంది. తొలిసారి ఈ ఇంజన్లకు ఏసీ, డ్రైవర్‌కు టాయిలెట్ సౌకర్యం వంటివి కూడా ఉంటాయి. భద్రత, ప్రమాదాల నివారణకు అడ్వాన్స్‌డ్ కవర్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నారు. రూ.20,000 కోట్లతో నిర్మితమైన దహోద్ ఫ్యాక్టరీలో ప్రస్తుతం నాలుగు ఇంజన్లను ఉత్పత్తి చేశారు. ఇవి 'మాన్యుఫ్యాక్చర్డ్ ఇన్ దహోద్' అనే లేబిల్ కూడా కలిగి ఉంటాయి.ఈ ప్రాజెక్టుతో దహోద్‌లోని సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కలుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో గణనీయంగా ఈ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుంది. కాగా, 9000 హెచ్‌పీ, 6 యాక్సిల్ ఎలక్ట్రిక్ ఇంజన్ యావరేజ్ స్పీడ్ గంటకు 75 కిలోమీటర్లు ఉంటుంది. ఈ ఇంజన్ల మెయింటెనెన్స్ ఖరగ్‌పూర్ (పశ్చిమబెంగాల్), విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్) రాయపూర్ (ఛత్తీస్‌గఢ్), పుణె (మహారాష్ట్ర)లోని డిపోల్లో నిర్వహిస్తారు.

# ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం :బండి సంజయ్

కరీంనగర్ : –ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారన్నారు.

పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు.

ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించిందన్నారు. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశామన్నారు.

పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారిందని టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోందన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగిందని పేర్కొన్నారు బండి సంజయ్. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయన్నారు. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉండటం సంతోషకరమన్నారు.

పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుందని, టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదేనని ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనమని అన్నారు. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచనే లేదని యాంటీ టెర్రరిజం దే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు..

# ఆపరేషన్ కగార్.. భద్రత బలగాల నెక్స్ట్ టార్గెట్ అతడేనా?

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి
మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి
భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు
మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర ప్రభుత్వం
2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తామన్న అమిత్ షా

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు.

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన పోస్టును ప్రధాని నరేంద్ర మోదీ రీపోస్ట్ చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్వపడుతున్నాను. మావోయిజం ముప్పును పూర్తిగా తొలగించి, ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని తన సందేశంలో తెలిపారు.మాఢ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ కూంబింగ్‌లో బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు పాల్గొన్నాయి.

ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్ట పర్వత ప్రాంతాల్లో 24 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఆపరేషన్‌లో 16 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. తాజా ఘటనతో మావోయిస్టుల ఏరివేత చర్యలు మరింత ముమ్మరమయ్యాయని స్పష్టమవుతోంది.

# ఎన్‌కౌంటర్ లో మావోయిస్ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం

అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పై అలిపిరి లో బాంబ్ బ్లాస్ట్, బలిమెలలో భద్రత బలగాలపై దాడిలో నంబాల కీలక సూత్రధారి. భారతదేశ మావోయిస్టు ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. ప్రస్తుతం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. 2018 లో ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి నుంచి ఆయన ఈ బాధ్యతలు స్వీకరించారు%ూ

**వ్యక్తిగత నేపథ్యం..**

పుట్టిన సంవత్సరం: 1955

జన్మస్థలం: జియన్నపేట గ్రామం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్

విద్యా ప్రస్థానం: వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మునుపటి రీజినల్ ఇంజినీరింగ్ కాలేజ్) నుంచి బీటెక్ పూర్తి చేశాడు.

ఉద్యమంలో పాత్ర

నంబాల కేశవరావు 1970ల నుంచి నక్సలైట్ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్నారు. 1980లో ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. 2004లో పీపుల్స్ వార్ మరియు మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా విలీనంతో ఏర్పడిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)లో కేంద్ర సైనిక కమిషన్ నాయకత్వ బాధ్యతలు చేపట్టారు.

సైనిక నైపుణ్యం

గెరిల్లా యుద్ధ నైపుణ్యాలు, పేలుడు పదార్థాల వినియోగం, ముఖ్యంగా ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైసెస్ వినియోగంలో నిపుణుడు. 1987లో బస్తర్ అడవుల్లో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలాం మాజీ యోధుల దగ్గర శిక్షణ పొందారు.

**ప్రముఖ దుర్ఘటనలు..**

నంబాల కేశవరావు అనేక ప్రధాన మావోయిస్టు దాడుల వెనుక ఉన్నారని అనుమానిస్తున్నారు. 2010లో దంతేవాడలో 76 సీఆర్‌పీఎఫ్ జవాన్లు హతమైన దాడి, 2013లో జీరాం ఘాటీలో 27 మంది, అందులో మాజీ మంత్రి మహేంద్ర కర్మ, కాంగ్రెస్ నాయకుడు నంద కుమార్ పటేల్ హత్యలు ఆయన ప్రణాళికలో భాగంగానే జరిగాయని భావిస్తున్నారు. అలాగే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తిరుపతిలో జరిగిన బాంబు దాడి , ఆంధ్రప్రదేశ్‌లోని అరకులో తెలుగుదేశం పార్టీ నాయకుడు కిడారి శరవేశ్వర్ రావు హత్య, బలిమెలలో దాడిలో కూడా కేశవరావు హస్తం ఉందని అధికార వర్గాలు అంటున్నాయి.

**ప్రస్తుత స్థితి**

ప్రస్తుతం భారత జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ హిట్ లిస్టులో నంబాల కేశవరావు ఉన్నారు. ప్రస్తుతం పరారీ జాబితాలో ఉన్నాడు. ఇతడి సమాచారం కోసం రూ.1.5 కోట్ల బహుమతి ప్రకటించబడింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర అడవుల్లో మావోయిస్టు కార్యకలాపాలను నడిపిస్తున్నారని సమాచారం.

# రాహుల్ గాంధీ ఎమోషనల్ ట్వీట్

హైదరాబాద్: దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఇవాళ ఢిల్లీలోని వీర్‌భూమిలో ఆయన సమాధి వద్ద రాహుల్ గాంధీ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోనియా గాంధీ మల్లిఖార్జున ఖర్గే తో పాటు పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. ఈ మేరకు రాహుల్ గాంధీ తన తండ్రిని స్మరించుకుంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం '%శ%' (ట్విట్) వేదికగా ఎమోషన్ ట్వీట్ చేశారు. 'నాన్నా.. నీ జ్ఞాపకాలు ప్రతి అడుగులో నాకు మార్గదర్శనం చేస్తాయి. నీ పూర్తి కాని కలలను సాకారం చేయడమే నా సంకల్పం, వాటిని నేను నెరవేరుస్తా'. అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. తన పాలనలో కీలక నిర్ణయాలు తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేశారని, 18 ఏండ్లకే ఓటు హక్కు, విప్లవాత్మకమైన ఐటీ పాలసీ, గ్రామస్థాయిలో పాలనను బలోపేతం చేయడానికి పంచాయతీరాజ్ చట్టం రూపకల్పన చేశారని ఖర్గే గుర్తు చేశారు.

# రేవంత్ ది కమిషన్ , కమీషన్స్ ప్రభుత్వం :కెటిఆర్

నల్లగొండ,: సమస్యలను గాలికి వదిలి నోటీస్ లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ మండిపడ్డారు.నల్లగొండలో నేడ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన



కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

ఎస్ ఎల్ బిసి టన్నెల్ కూలి, 8 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు%ూ% అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది రేవంత్ సర్కార్ కు లేకపోయిందన్నారు%ూ% మీ కమిషన్‌ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారని మండిపడ్డారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇదన్నారు%ూ% ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి ఉంచి, కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారన్నారు కెటిఆర్.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు అని అన్నారు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కమిషన్ లు, కమీషన్ల ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

# బలూచ్ బాంబ్ దాడిపై పాక్ ఆరోపణలు.. తోసిపుచ్చిన భారత్



న్యూఢిల్లీ: బలూచిస్థాన్‌లో స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో ప్రమేయం ఉందన్న పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. పాక్ సైన్యం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నదని విమర్శించింది. ఉగ్రవాదానికి కేంద్రంగా పేరుగాంచిన పొరుగు దేశం అలాంటి వాదనలు చేయడం సాధారణమని పేర్కొంది. బలూచిస్థాన్‌లోని స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో నలుగురు విద్యార్థులు సహా ఆరుగురు మరణించారని, 12 మందికి పైగా గాయపడ్డారని బలూచిస్థాన్ సీఎం సర్ఫరాజ్ బుగ్టి మీడియాకు తెలిపారు.

## విద్యా ప్రమాణాల పెరుగుదలకు శిక్షణ



-ఎంఈఓ యాదవ రెడ్డిసిద్దిపేట టైమ్స్,చిన్నకోదూరు

విద్యా ప్రమాణాల పెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల పటిష్టానికి దోహదపడే ఐదు రోజుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోర్సు డైరెక్టర్, చిన్నకోదూరు మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి కోరారు. చిన్నకోదూరు మండలం పెద్దకోదూరు ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎల్ఎఫ్ఎల్, ఎస్జీటీ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండి విద్య ప్రమాణాల పెంపు కోసం ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనలు చేపట్టాలన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ లపై ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు పాటించి విద్యార్థులను అన్ని విషయాల్లో ప్రావీణ్యత సాధించేలా చూడాలన్నారు. ప్రతి సెషన్ లో ఉపాధ్యాయులు ఆరోజు జరిగిన శిక్షణ పై సమగ్రంగా చర్చించడంలో అందరు భాగస్వామ్యం కావాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపరిచి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వందమంది ఉపాధ్యాయులను రెండు గ్రూపులుగా విభజించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులను బుధవారం డిఆర్పిలు బాల భాస్కర్, హరిదాసులు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు మల్లారెడ్డి, సతీష్, మల్లయ్య, భాస్కర్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్ వివిధ విషయాలను ఉపాధ్యాయులకు బోధించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించగా పలువురు నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, నాయకులు పుర్మా ఆగం రెడ్డి, మంజె మల్లేశం, ఆడెపు చంద్రయ్య, ఆడెపు నరేందర్, అల్లం శ్రీనివాస్, మామిడాల నాగరాజు, కాటం శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, అంబాల రాము గౌడ్, వెంకటయ్య గౌడ్, గూడ రాజిరెడ్డి, చింతల మల్లేశం, గద్దల మహేందర్, తుమ్మలపల్లి సంతోష్, బండి శ్రీనివాస్, గోనె కిషన్, బడే మియా, మల్లిగారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎన్ఓసి అందజేత



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన కుక్కల చిన్న లింగం అనారోగ్యానికి గురికాగా చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయల ఎన్ఓసిని చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. అదేవిధంగా చేర్యాల పట్టణానికి చెందిన పోతుగంటి కరుణాకర్ కు 47,500, ముస్కాన్ కు 25,000, పరణ బేగంకు 35,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం కొమ్ము నరసింగరావు మాట్లాడుతూ చిన్న లింగం అనారోగ్య పరిస్థితిని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి ఎన్ఓసి ఇప్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు నర్సింగరావు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇప్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి లకు రిలీఫ్ ఫండ్ చెక్కులను పొందిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, నాయకులు ఉట్లపల్లి శ్రీనివాస్, ఎండి కాజా, ఎలుగల దుర్గయ్య, అంబాల నాగులు, పశ్చిమడ్ల వెంకటయ్య, బీరుకూరి శ్రీనివాస్, గుడాల శ్రీనివాస్, ఎండి నాజర్, కూరెళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే పాఠశాలలలో హాజరు శాతం పెరుగుతుంది

-చట్టాలపై అవగాహన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి. కవిత దేవి

సిద్దిపేట టైమ్స్ జహీరాబాద్ మే 21:

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీమతి కవిత దేవి నిర్వహించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం పెంచాలని, దానికి తగినంత కృషి చేయాలని అన్నారు. అలాగే ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తున్నాయని, బాల కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించినప్పుడే పాఠశాలలలో హాజరు శాతం పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో




నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల విద్యాధికారి బస్వారాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రయాణం నరకప్రాయం

- గుంతల మయంగా రోడ్లు
- పట్టించుకునే వారెవ్వారు
- కానరాని ప్రజాప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు







సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ :

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది. దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల ప్రజల పరిస్థితి. ప్రయాణం చేయాలంటే ఒకటికి నాలుగు సార్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. గుంతల మయంగా మారి కంకర తేలి ఉండడంతో కిలోమీటర్ ప్రయాణానికి అరగంటకు పైగా సమయం పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మల్లేశంపల్లి నుండి కోనాపూర్ వరకు రోడ్డు పునర్ నిర్మాణానికి 2022 సంవత్సరంలో 91 లక్షలు మంజూరు కాగా రోడ్డు నిర్మాణ పనులకు నాటి ఎంపీ, నేటి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శిల పలకం వేసి పనులు ప్రారంభించిన నేటికీ ఆ రోడ్డుకు తట్టెడు మట్టి కూడా పోయక పోవడంగమనర్హం. ఈ రోడ్డు కంకర తేలి, గుంతల మయంగా మారి ప్రయాణం అంటే ప్రజలు జంకాల్సి పరిస్థితి ఉంది. దీర్ఘ కాలం పనులు పెండింగ్ లో ఉండటం వల్ల నిధులు వెనక్కి వెళ్ళాయని తాజా మాజీ సర్పంచుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులు దార సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు ముఖ్యంగా మండల పరిధిలోని మొండి చింతా నుండి రాయపోల్ మండలం బేగంపేట వరకు గల రోడ్డు నిర్మాణం పనులు నెలల తరబడి ఈ నత్తి నడకన కొనసాగుతున్నాను. దీని మూలంగా సుమారు 15 గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. కోనాపూర్ నుండి మొదలుకుంటే మాచినపల్లి వరకు ప్రతిరోజు ఆయా గ్రామాల ప్రజలు దౌల్తాబాద్ మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణం పెద్ద ప్రయాసగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానితోపాటు అహమద్నగర్ నుండి గుర్రాల సోప్ వరకు గల రోడ్డు నిర్మాణం కోసం అక్కడక్కడ తవ్వి వదిలేశారు. గుంతల మంగా మారి ప్రయాణం ప్రమాదకరంగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అహమద్నగర్ నుండి గొల్లపల్లి వరకు పూర్తిగా ధ్వంసం అయినా సంవత్సరం నర తరబడి పట్టించుకున్న నాధుడే లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గొల్లపల్లి నుండి ఇందూ ప్రియాల వరకు రోడ్డు మరమ్మత్తుల కోసం తవ్వి వదిలేయడంతో ప్రయాణం నరక ప్రాయంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు రోడ్ల పరిస్థితి పై సమీక్షించి త్వరితగతిన పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**కానరాని ప్రజాప్రతినిధుల జాడ :**

టిఆర్ఎస్ పార్టీ నుండి దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి, బిజెపి నుండి పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన రఘునందన్ రావు లు అడదా పడదా పర్యటనలు చేస్తున్నా అవి కార్యకర్తల ఓదార్పులకే వరకే సరిపోతుంది అని పలు గ్రామాలకు ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడంలో ఇద్దరు ప్రజా ప్రతినిధులు అంటి ముట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు మండల వ్యాప్తంగా చేర్చ నడుస్తుంది. దానికి తోడు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే ఓడిపోయిన మాజీమంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడు చేరుకు శ్రీనివాస్ రెడ్డి అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ఇప్పటికే పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. దీంతో ఆయా కార్యక్రమాలకు ఎంపీ ఎమ్మెల్యే దూరంగా ఉంటున్నారు. దీంతో అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నచందంగా అవంతాబాయి మండల ప్రజల పరిస్థితి మారిందని పలువురు వాపోతున్నారు.

**పనులు పరిశీలించిన ముందుకు సాగక :**

మండల పరిధిలోని కోనాపూర్ నుండి రాయపోల్ మండలం బేగంపేట వరకు నిర్మాణం చేపడుతున్న రోడ్డు పనులను ఇటీవల దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చేరుకు శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అయినా తమకు పట్టనట్లుగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. ఇప్పటికైనా త్వరగా నా పనులు పూర్తి చేసి రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్

## - పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 22 నిజాంపేట మండల పరిధిలో లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్ బుధవారం పర్యటించారు. ఈ పర్యటనలో పలు కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన నాగరాజు అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన జంగిటి స్వామి అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని చూచి చెల్లించి ఐదు వేల రూపాయలు 25 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు



అందజేశారు. అలాగే నిజాంపేట మండల కేంద్రానికి చెందిన రఘు తండ్రి పక్షవాతంతో బాధపడుతున్నాడు తల్లి పారిశుద్ధ్య కార్మికురాలు ఇంటి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక రఘు బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి పనిచేస్తున్న సమయంలో దురదృష్టవంతు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఇట్టి విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేశారు. పేద ప్రజలకు తానున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తున్న లీలా గ్రూప్ మోహన్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు





మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో కిరణ్,నాగరాజు, ఆకుల రమేష్, బండారి చంద్రం, నరేందర్, ఆంజనేయులు, దేవుని రమేష్, బోడప ట్ల శ్రీనివాస్, ప్రవీణ్, రామచంద్రం, స్వామి,, శ్రీకాంత్, లీలా గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సేవల క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ లో అన్ని జిల్లాల్లో ఉత్తమ జిల్లాగా మెదక్ జిల్లా ఎంపిక





**- రాష్ట్రం లోనే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నర్సాపూర్**

**జిల్లా ఎస్పీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి**

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 22

పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ జనవరి 09 2025 తేదిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను రాష్ట్ర గౌరవ %ణ+ూ% శ్రీ జితేందర్ ఐపీఎస్ గారి చేతుల మీదగా ఆవిష్కరించారు. జనవరి నుండి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంక్ ను పొందుపరచడం జరిగింది. అందులో జిల్లాలో మెదక్ జిల్లా మొదటి స్థానం ఎంపీక కావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ గారు అన్నారు. ఈరోజు డీజీపీ గారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్టిఫికేషన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి అదనపు ఎస్పీ శ్రీ.ఎస్ మహేందర్ గారు రాష్ట్ర గౌరవ డిజిపి గారి చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది అని అన్నారు.

సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్రంలోనే 10 ఉత్తమ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లాకు చెందిన రెండు పోలీస్ స్టేషన్లు ఉండడం మెదక్ జిల్లా పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలకు నిదర్శనమని అన్నారు.అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కి 1 స్థానం మరియు తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ స్థానం పొందడం జరిగింది ఆయా పోలీస్ స్టేషనులకు చెందిన %ూనూ% లు



నర్సాపూర్ ఎసై శ్రీ. లింగం గారు మరియు తూప్రాన్ ఎసై శ్రీ. శివానందం గారు సర్టిఫికెట్ను రాష్ట్ర గౌరవ డిజిపి జితేందర్ గారి చేతుల మీదగా అందుకోవడం జరిగింది.అదేవిధంగా ఫోక్సో కేసులలో %×ూ% గా ఉండి 60 రోజుల లోపే ఎక్కువగా చార్జ్ షీట్లను వేసినందుకు గాను తూప్రాన్ డిఎస్పి శ్రీ ఎస్ వెంకట్ రెడ్డి గారికి రాష్ట్రంలోనే రెండో స్థానం పొంది గౌరవ అడిషనల్ డీజీపీ శ్రీ అనిల్ కుమార్ గారి చేతుల మీదగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగింది.

# అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం

సిద్దిపేట టైమ్స్ రామాయంపేట మే 22:

రామాయంపేట నిజాంపేట మండలాలలో బుధవారం కురిసిన అకాల వర్షానికి అన్నదాత పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. రామాయంపేట మండలంలోని రాయలపూర్, అక్కన్నపేట,నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామం తోపాటు పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం అకాల వర్షంతో తడిసిపోయింది. ఒకవైపు లారీల కొరత మరోవైపు హమాలీల కొరతతో ప్రభుత్వం, అధికారుల అనుకున్న విధంగా లక్ష్యం నెరవేరడం లేదు. ఒకవైపు అకాల వర్షాలు అధికారులను ప్రభుత్వాన్ని ఆందోళనలో ముంచిత్తుతున్నాయి. దీనితో కల్లాల వద్ద ఉన్న వారి ధాన్యం అకాల వర్షంతో తడిసి ముద్దఅవ్వడంతో ఆరుగాలం శ్రమించి కష్టపడ్డ రైతన్నకు కన్నీళ్లు మిగులుతున్నాయి. అధికారులు ప్రభుత్వం స్పందించి త్వరితగతిన లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెనువెంటనే రైసు మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు జరిగినప్పటికీ కొన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం లారీల కొరత కారణంగా హమాలీల కొరత కారణంగా మిల్లులకు



తరలించలేకపోయారు. దీనివల్ల బుధవారం కురిసిన అకాల వర్షానికి పాలు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్యా లభిస్తుంది

**-మెదక్ డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర పరిశీలకులు గంగయ్య.**

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయి నుంచే విద్యను బలోపేతం చేయడానికే ప్రభుత్వం ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మెదక్ డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు గంగయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని ప్రాథమిక తరగతులకు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్య బోధన చేయాలనే అంశాల పైన రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వృత్యంతర శిక్షణలో భాగంగా రాయపోల్ మండలంలో నిర్వహిస్తున్నటువంటి శిక్షణ తరగతులను పరిశీలించడం జరిగిందన్నారు.అలాగే పరిశీలించిన అంశాలను ఉపాధ్యాయులతో పంచుకోవడం జరిగిందన్నారు.ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై జరుగుతున్న శిక్షణలో ఆక్టివిటీని అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలతోని ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందన్నారు.అలాగే పరిసరాల విజ్ఞాన శాస్త్ర శిక్షణ తరగతులను పరిశీలించి పరిసరాలు అంటే మనం నివసిస్తున్న పరిసరాలను అవలోకన చేసుకుంటూ విద్యార్థులకు అద్భుతమైన బోధన అందించాలని వారు ఉపాధ్యాయులకు సూచించారు. శిక్షణ తరగతులలో ఏర్పాటు చేసిన వసతులు ఉపాధ్యాయులకు అందుబాటలో ఉన్నాయని పరిశీలకులు సంతృప్తి చెందారు.ఈ శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని పాఠశాలలో అమలు చేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధిమే21

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గల ఐకేపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా వెంటనే లారీలను రప్పించి హమాలీలతో లారీలో వరిధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ



ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను ఆదేశించారు. అనంతరం గజ్వేల్ వ్యవసాయ



మార్కెట్ యార్డ్ ను సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించినందుకు జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు.

జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 22 :

నిజాంపేట,మండల కేంద్రంలో బుధవారం భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులుమాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,ముత్యాల మధుసూదన్ రెడ్డి,గరుగుల శ్రీనివాస్,లింగస్వామి, లాయర్ తాడెంవెంకటేష్, ఋషికేష్,అంజి రెడ్డి,బన్నీ, తదితరులుపాల్గొన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ..



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 22

నిజాంపేట కు చెందిన మంగళి విజయరవి,ల కుమార్తె రేణుక వివాహానికి బుధవారం గ్రామస్తుడు పంజా మహేందర్, పుస్తె మట్టెలను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ, నసీరుద్దీన్, వై వెంకటేశం, తీగల రాజేందర్ గౌడ్, పెద్దపైడి రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 22

నిజాంపేట మండల పరిధిలో రజాక్ పల్లి గ్రామానికి చెందిన బాల మల్లవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీల కనకరాజు 5వేల రూపాయలతోపాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రవి,శ్రీకాంత్, కనకరాజు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి లో రాజీవ్ గాంధీ వర్ధంతి



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ల ఆదేశానుసారం మండల కేంద్రంలో బుధవారం కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య, సార్ల లింగం, ఏర్పుల రాజు, ఉప్పల వంశీ, గీస లింగం, ఏర్పుల కనకరాజు, ఏనిశెట్టి కిరణ్, కొయ్యడ ప్రశాంత్, లింగంపల్లి మహేష్, బాల్ నరసయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన చిక్కుడు సత్తయ్య కు మంజూరైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా



చెక్కును బ్యాంకులో జమ చేసుకోవాలని బాధిత కుటుంబానికి ఆయన సూచించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో చెక్కు మంజూరి అయినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీధర్, పాశం స్వామి, చిక్కుడు స్వామి తదితరులు ఉన్నారు.

## మిల్లర్ల తో సమీక్ష సమావేశం అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేట ప్రతినిధిబీ మే21

అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఖరీఫ్ 2024- 25 సిఎంఆర్ బాకీ ఉన్న మిల్లర్ల తో కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2024 25 లో 126 మిల్లులకి ధాన్యం ఇవ్వడం జరిగిందని మిల్లర్లు 1,91,769 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీ కి గాను 1,17,549 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయడమైనది ఇంకను 74,221 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ డెలివరీ చేయవలసి ఉన్నది. సిఎంఆర్ డెలివరీ చేయుటకు గడువు 31.05.2025 తో ముగుస్తుంది కావున మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్ డెలివరీ పూర్తిచేయాలని అడిషనల్ కండక్టర్ ఆదేశించారు. గడువులోపు సీఎంఆర్ డెలివరీ చేయని మిల్లర్లపై అగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లైస్ ప్రవీణ్, డిసిఎస్ఓ ఇంచార్జ్ సాయి రవి మరియు ఇతర సివిల్ సప్లైస్ అధికారులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో జరిగే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ ను విజయవంతం చేద్దాం



సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట మే 21

ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ లో జరిగే విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట బలిజ సంగము గౌరవ అధ్యక్షుడు నరుకుల శివప్ప కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో జిల్లా అధ్యక్షుడు భద్రప్ప తో కలిసి శివప్ప మాట్లాడారు. జహీరాబాద్ లో నిర్వహించే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా తరుపున పెద్ద ఎత్తున వీరశైవ లింగ బలిజ సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పెన గౌరిశంకర్, ఆకుల ప్రశాంత్, గుందే శివకుమార్, మల్లేశం, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుడు, చిత్రకారుడు పెంటన్న మృతి..

రచయితలు, కళాకారుల నివాళి..

మెడికల్ కళాశాలకు పార్థివదేహం..



**సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేట, మే 21:**

సిద్దిపేట చెందిన ప్రముఖ చిత్రకారుడు, కళాకారుడు, కవి చొప్పదండి ప్రవీణ్ అలియాస్ పెంటన్న(72) మరణించారు. నాలుగైదు రోజుల నుండి తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. కాకతీయ యూనివర్సిటీలో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేసిన ఆయన రిటైర్డ్ అయ్యారు. సిద్దిపేట ప్రేరణ సాహితి సంస్థ, నవ్య కళానికేతన్ లో ఆయన పని చేశారు. ప్రముఖ రచయిత శారద కథలపై పరిశోధన చేశారు. అందంగా, ఆకర్షణీయంగా రాయడం ఆయన ప్రత్యేకత. థియేటర్ ఆర్ట్స్ కోర్సు పూర్తి చేసిన నటుడు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రదర్శించిన గార్దబండం, గోగ్రహణం నాటకాల్లో ఆయన కళాకారుడిగా జీవించాడు. అభ్యుదయ భావాలు ఉన్న పెంటయ్య శ్రీ శ్రీ, చూడు చూడు నీడలు కవితలను తనదైన శైలిలో గానం చేశాడు. ఆయన కుటుంబ సభ్యుల అనుమతి మేరకు పెంటన్న పార్టీవ దేహాన్ని సిద్దిపేట మెడికల్ కళాశాలకు పరిశోధనల కోసం అందజేశారు.

**ప్రముఖుల నివాళి..**

పెంటన్న ఆకస్మిక మృతి పట్ల ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిద్ధారెడ్డి , కవులు కొమరవెల్లి అంజయ్య, పప్పుల రాజిరెడ్డి ,వేముగంటి మురళి, తైదల అంజయ్య, భగవాన్ రెడ్డి, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, తెలంగాణ రచయితల సంఘం మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు పొన్నాల బాలయ్య , తోట అశోక్, గంభీరావుపేట యాదగిరి, కలకుంట రంగాచారి, సిద్ధంకి యాదగిరి, ప్రముఖ చిత్రకారుడు ప్రభాకర్ తదితరులు సంతాపాన్ని ప్రకటించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 22

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలం గజగట్లపల్లి గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిలతో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గవ్వలపల్లి చౌరస్తా నుండి గజగట్లపల్లి వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. అంబేద్కర్ గొప్ప సంఘసంస్కర్త మంచి న్యాయవాదని హరీష్ రావు పేర్కొన్నారు..దేశ గమనాన్ని మార్చడంలో ఆయన పాత్ర ఎనలేనిది అన్నారు.సమాజంలో నెలకొన్న అజ్ఞానం అంధకారం తీర్చుకుంటూ జ్ఞానపు వెలుగులను విరిజింబిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది







అన్నారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట మండల పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ రైతుబంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి తాజా మాజీ సర్పంచులు మీనా రవీందర్, సుంకరి కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, మంచాల లక్ష్మణ్, సిద్దిరాములు రెడ్డి, రమేష్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి ప్రసాద్ గౌడ్ సొసైటీ చైర్మన్ లు అంజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం సురేష్, మెదక్ రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, జితేందర్ గౌడ్, మండల నాయకులు బండారు స్వామి బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్, యేమ చంద్రం, వెంకటేశ, సుధాకర్ నాయక్ తోట రమేష్, దుర్గపతి, లాలు నాయక్, మురళి, ఇమ్మడి నరేష్, అత్తెలి నాగరాజు, పోతారాజు రాజు, శేఖర్, కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసి ముద్దైన ధాన్యం

-లబోదిబో అంటున్నా అన్నదాతలు

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన అన్నదాతలకు అకాల వర్షం కారణంగా నిరాశే మిగిలింది. బుధవారం తెల్లారుజామున, సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు రాయపోల్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద వసతులను ఏర్పాటు చేయలేక పోయింది. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం కాపాడుకోలేని స్థితిలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో వర్షం నుంచి వంటలు కాపాడుకోవడానికి టార్ఫలిన్ కవర్లను సబ్సిడీ రూపంలో ప్రభుత్వం విక్రయించాల్సి ఉండగా, ఇంతవరకు ఎక్కడా కూడా ఇలాంటి చర్యలు చేపట్టలేదు. అందుబాటులో టార్ఫలిన్ కవర్లు లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఆరునెలలు కష్టపడి





పండించిన పంట తీరా విక్రయించి చేతికి డబ్బులు



అందే సమయంలో అకాల వర్షం కురిసి ధాన్యం మొత్తం తడిసిపోవడంతో ఇప్పుడు మా పరిస్థితి ఏంటని అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వమే మద్దతు ధరను కల్పిస్తూ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుండటంతో పూర్తిస్థాయిలో ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు...



-యూరియా అధికంగా వాడడం మంచిది కాదు

రసాయనిక ఎరువులు ప్రాంతం

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:

గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల వారు, సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో రానున్న వానాకాలం సాగుకై రైతులను సమాయత్తం చేయడం కోసం మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని" నిర్వహించారు. ఈ సందర్భంగా తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా. ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ రైతు సోదరులకు సిఫారసు మేరకు యూరియా వాడక%శీ%, రసాయనాలను అవసరాన్ని బట్టి వినియోగ%శీ%, రశీదు



లను భద్రపరచుకోవడం, నేల సంరక్షణ, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, పంట వ్యర్థాలను కాల్చి వేయడం వలన వచ్చే నష్టాలు పంట మార్పిడి గురించి అవగాహన కలిగించారు. అనంతరం శాస్త్రవేత్త ఎ . సరిత మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. తర్వాత దౌల్తాబాద్ మండల పశు వైద్యాధికారి, డా. ఎ . పరశురామ్ మాట్లాడుతూ వేసవిలో పశువులు పెంపకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వాక్సినేషన్ వివరాల గురించి తెలిపారు .తరువాత దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్రీ సత్య అన్వేష్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్త ల సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు రాబట్టోచని మరియు ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అలాగే ఈ కార్యక్రమం లో దౌల్తాబాద్ మండలానికి చెందిన 04 వ్యవసాయ విస్తరణ అధికారులు 63 మంది రైతులు, అలాగే వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు సంతోష్ కుమార్, రజినీకాంత్ , శిరీష , సునంద

# అభివృద్ధి చేయడమే నా జీవిత లక్ష్యం

- 18 నెలలుగా దుబ్బాక అభివృద్ధి శూన్యం
- ఎంతమంది అడ్డొచ్చిన దుబ్బాక ను అభివృద్ధి చేసి చూపిస్తా
- దుబ్బాక రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తా
- నా ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక అభివృద్ధికి తోడ్పడతా
- దుబ్బాక మెడికల్ అసోసియేషన్ భవనం ప్రారంభించిన ఎంపీ
- దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి అందరూ సహకరించండి
- మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు









సిద్ధిపేట్ టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి

తన హయాంలోనే దుబ్బాక అభివృద్ధి చెందిందని నా తర్వాత ఇప్పటివరకు దుబ్బాక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న విధంగా ఉందని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు అన్నారు. బుధవారం రోజున దుబ్బాక మెడికల్ అసోసియేషన్ వారు నిర్మించిన అసోసియేషన్ భవనాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి చేయాలనుకుంటే ఏ విధంగానైనా చేయొచ్చు అన్నారు ఉప ఎన్నికల్లో తాను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తనకు అడుగడుగునా ఆటంకం కలిగించారన్నారు. కానీ తాను మాత్రం వెనక్కి తగ్గకుండా కేంద్ర నిధులు తెచ్చి దుబ్బాక్ లో రోడ్లు వేయించాను అని గుర్తు చేశారు. తాను చేసిన ఒత్తిడి వల్లనే ఆగిపోయిన 100 పడకల ఆసుపత్రి ఆలోచన లేనటువంటి దుబ్బాక బస్టాండ్ లాంటి నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంగా సాధించానన్నారు. వెనుకబడ్డ దుబ్బాక ప్రాంతం నుంచి బొంబాయికి దుబాయ్ కి గల్ఫ్ లకు వెళ్లకుండా యువత కు ఇక్కడే ఉపాధి లభించే విధంగా ఐటిఐ భవనం నిర్మిస్తే తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఎంత నిర్మాణంలో ఉందో 18 నెలల తర్వాత కూడా అంతే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ కలలు కన్నా స్వర్గీయ ముత్యం రెడ్డి స్వర్గీయ రామలింగారెడ్డి హరీష్ రావుల కు దుబ్బాక నుంచి ముస్తాబాద్ డబుల్ రోడ్డు వేయడం సాధ్యం కాకపోతే తాను ఎమ్మెల్యే అయిన తర్వాత కేంద్రానిధులతో దుబ్బాక ముస్తాబాద్ డబుల్ రోడ్డు వేసి ప్రజలకు సౌకర్యం కల్పించామన్నారు. ఇట్లా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని తాము ప్రతిపక్షంలో ఉన్నామని ఏం చేస్తామని కాకుండా నిధులు తెచ్చే మార్గాలు ఎంచుకొని తమను నమ్ముకున్న నియోజక వర్గ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. తాను ఎక్కడ ఉన్న గతంలో తన నమ్మి ఒకసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన దుబ్బాక గడ్డను తాను ఎప్పుడు మర్చిపోను అని దుబ్బాకను అన్ని రంగాల్లో అభివృద్ధి అయ్యేటట్టు తన సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా చేసే విధంగా తాను శాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా అప్పిపూర్ అంబేద్కర్ విగ్రహం నుండి దుబ్బాక తెలంగాణ తల్లి విగ్రహాలకు త్వరలోనే ఫోర్ లైన్ రోడ్డు నిర్మిస్తామన్నారు. ఎంతోమంది దుబ్బాక మండలంలో వెలిసిన రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయానికి రాజక్క పేట నుండి వెళ్లాల్సి ఉండడంతో ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని మల్లాయిపల్లి గ్రామ ప్రజలు తెలపడంతో, వెంటనే అధికారులతో మాట్లాడి దుబ్బాక మల్లాయిపల్లి గ్రామం మీదుగా రేకులకుంట దేవస్థానానికి రోడ్డు వేయాలని అధికారులకు చూయించారు. కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్ ,టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రొట్టె రాజమౌళి,బీజేపీ నాయకులు దూలం వెంకట్ గౌడ్ కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి సంపంగి అశోక్, సుంకోజి ప్రవీణ్, శ్రీకాంత్ యాదవ్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు అంతకుముందు బాలికలు చేసిన స్వాగత నృత్యాలను తిలకించిన రఘునందన్ రావు వారిని ప్రత్యేకంగా అభినందించారు

# ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేటబీ మే21



అగ్రవర్ణ పేద విద్యార్థులకు పై చదువుల్లో రిజర్వేషన్ల కోసం ఎకనామికల్లీ వీకర్స్ సెక్షన్(ఈడబ్ల్యూఎస్), ఫీజు రీయంబర్స్మెంట్, ఉపకార వేతనాల కోసం

ఎకనామికల్లీ బ్యాక్వర్డ్(ఈబీసీ) సర్టిఫికెట్లు అవసరమవుతాయని రెడ్డి జేఏసీ సిద్దిపేట జిల్లా నాయకుడు పాతూరు వెంకటరెడ్డి తెలిపారు. వీటి కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంసెట్, నీట్, పాలిటెక్నిక్ సంబంధించిన విద్యార్థులు రేషన్ కార్డు కలిగి ఉన్నవారు మీసేవ కేంద్రాల్లో అప్లై చేసుకోవలన్నారు. దీనికి సంబంధించిన రెవెన్యూ అధికారులు అప్లికేషన్ పరిశీలించి అర్హత కలిగిన వారికి త్వరితగతిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు.

# కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ



ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణను సందర్శించిన డైట్ ప్రిన్సిపాల్ : ఏ. గంగయ్య

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి మండల స్థాయి ఉపాధ్యాయుల రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించినటువంటి డైట్ ప్రిన్సిపల్ గంగయ్య మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ అందించి పాఠశాల స్థాయిలో అది వినియోగించబడాలని సూచించడం జరిగింది నేడు నడుస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏ విధంగా అయితే చలామణి అవుతుందో దానికి అనుగుణంగానే విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు మండల స్థాయిలో శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు కచ్చితంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించాలని వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు రిసోర్స్ పర్సన్ వేణుగోపాల్ మహారాజ్ బేగం త్యాగరాజు ప్రశాంత్ అదేవిధంగా పలు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పిలు రాజు నగేష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెరుగుదలకు శిక్షణ తరగతులు దోహదం..

**-శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి..**

**-ఎంఈఓ యాదవ రెడ్డి**

సిద్దిపేట టైమ్స్, చిన్నకోడూరు, మే,21:



విద్యా ప్రమాణాల పెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల పటిష్టానికి దోహదపడే ఐదు రోజుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోర్సు డైరెక్టర్, చిన్నకోడూరు మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి కోరారు. చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎల్ఎఫ్ఎల్, ఎస్జీటీ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఆయన ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండి విద్య ప్రమాణాల పెంపు కోసం ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనలు చేపట్టాలన్నారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ లపై ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు పాటించి విద్యార్థులను అన్ని విషయాల్లో ప్రావీణ్యత సాధించేలా చూడాలన్నారు. ప్రతి సెషన్ లో ఉపాధ్యాయులు ఆరోజు జరిగిన శిక్షణ పై అందరు సమగ్రంగా చర్చించడంలో అందరు భాగస్వామ్యం కావాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుపరిచి పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వందమంది ఉపాధ్యాయులను రెండు గ్రూపులుగా విభజించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులను బుధవారం డిఆర్పిలు బాల భాస్కర్, హరిదాసులు సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు మల్లారెడ్డి, సతీష్, మల్లయ్య, భాస్కర్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్ వివిధ విషయాలను ఉపాధ్యాయులకు బోధించారు.

# ఎస్టీ జాబితాలోకి నక్కల కులస్తులు...



ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయం...

సర్టిఫికెట్ల అందజేత..

నక్కల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ హర్షం వ్యక్తం



సిద్దిపేట టైమ్స్, తోగుటబీ మే21

నక్కల కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో నక్కల కులస్తులలో ఆనందం పెల్లి విరిసింది. తొగుట మండలం చిన్న ముత్యంపేట గ్రామంలో నివాసం ఉంటున్న నక్కల కులస్తులకు ఎస్టీ కులం సర్టిఫికెట్లను జారీ చేశారు. త్వరలోనే గ్రామంలోని అన్ని కుటుంబాలకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు రెవిన్యూ అధికారులు,తాసిల్దార్ శ్రీకాంత్ గ్రామాన్ని సందర్శించి, ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరు సర్టిఫికెట్లను సద్వినియోగం చేసుకొని, సంక్షేమ ఫలాలు పొందాలన్నారు. కాగా ప్రభుత్వ నిర్ణయంతో ముత్యంపేటలోని సుమారు 80 కుటుంబాలకు న్యాయం జరగనుంది.నక్కల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. సమరసత వేదిక ఆధ్వర్యంలో ఎనిమిదేళ్లపాటు పోరాటం సాగించి,చివరికి విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నక్కల కులస్తులకు అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం వెనుక కృషి చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కలెక్టర్ మిక్కిలినేని మన చౌదరి మరియు రెవిన్యూ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం..

-టీబి అలార్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్

సిద్దిపేట టైమ్స్, సిద్ధిపేట ప్రతినిధి మే21:



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి పల్వన్ కుమార్ ఆదేశాల మేరకు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ్ కుమార్ సూచనలు మేరకు టీబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రాఘవాపూర్ సిద్దిపేట రూరల్. గ్రామాలను సందర్శించడం జరిగింది. టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని టీబి అలార్ట్ ఇండియా ప్రోగ్రామ్ జిల్లా ఆఫీసర్ శ్రీనివాస్

అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం మండలం నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నారాయణరావుపేట, రాఘవపూర్, లక్ష్మీదేవిపల్లి, రావు రూకుల, చింతమడక గ్రామాల్లోని టీబి చాంపియన్స్ తో కలిసిమాట్లాడారు. క్షయ నివారణకు అన్ని రకాల మందులు లభిస్తున్నాయని వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నయం చేయవచ్చు అని గుర్తు చేశారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ తెమడ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేయించుకోవాలన్నారు.

వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే వెంటనే నివారించవచ్చున్నారు. క్షయ ఛాంపియన్లను అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. టీబి వ్యాధిగ్రస్తుల పట్ల ప్రేమ ఆత్మాభిమానంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ మందులు ఉచితంగా లభిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొనెల చూడాలన్నారు. టీబి సర్వైవర్స్ తో మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి ఆశ వర్కర్లకు పలు క్షయ వ్యాధిపై సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైద్య సిబ్బంది డాక్టర్ బాపురెడ్డి, .లు

ప్రియదర్శిని, అజయ్, వైద్య సిబ్బంది %ా%. పద్మావతి, భూంపల్లీ రాజు , సుధ, చంద్ర కళ, కరుణావతి, సుజాత, జ్యోతి. పద్మ, భారతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విరమణకు బయలుదేరిన హనుమాన్ స్వాములు



సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాలలో హనుమాన్ భక్తులు మాలధారణ చేసుకొని భక్తిశ్రద్ధలతో మండపాన్ని పూర్తి చేసుకొని మంగళవారం హనుమాన్ స్వాములు మాల విరమణ చేయడం కోసం హనుమాన్ దేవాలయాల లో ప్రత్యేక పూజలను నిర్వహించి ఇరుముడి ధరించి వారి వారి గ్రామ చివరి వరకు పాదయాత్ర ద్వారా హనుమాన్ భక్తులు బయలుదేరారు

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం..



రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేటబీ మే 21

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశలను కొనసాగిస్తామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. దేశాన్ని రాజీవ్ గాంధీ హయాంలో ఆర్థికంగా ఎంతో ముందుకు తీసుకువెళ్తే బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. ఆదాని అంబానీలకు దోచిపెడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గాంధీ కుటుంబం అంతా దేశానికోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల కుటుంబమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిజెపి ప్రభుత్వం చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నార అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గంప, మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, గ్యదరి మధు, కలీముద్దీన్, పూజల గోపి, మార్క సతీష్ గౌడ్, దాస్ అంజయ్య, వహాబ్, మెరుగు రాజు, చండి శ్రీనివాస్, కవిత, మార్క పద్మ, రజిని, సన, సాయి, ప్రతాప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న మున్సిపల్ సిబ్బంది , కమీషనర్



– డిసిసి జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి

సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట టౌన్:

సామాన్య ప్రజలను మున్సిపల్ సిబ్బంది , కమీషనర్ లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని డిసిసి జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను సిద్దిపేట మునిసిపల్ కార్యాలయం వెళ్లగా అక్కడ మొదటి, రెండవ అంతస్తు లోని అన్ని విభాగాల్లో తిరిగి చూడగా 95 శాతం సిబ్బంది లేరు, వారి కుర్చీలు కాలిగా దర్శనం ఇవ్వడం జరిగిందని అన్నారు గత కొన్ని వారాలు గా ఇలాగే అధికారులు అందుబాటులో ఉండకపోవడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్టు అక్కడికి వచ్చిన ప్రజలు ఆవేదన వైక్తం చేయడం జరిగిందని అన్నారు .వివరణ కోసం మున్సిపల్ కమీషనర్ కి ఫోన్ చెయ్యగా వారు ఫోన్ లిఫ్ట్ చేయడం లేదూ. ఎన్ని సార్లు ఫైన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం తో ప్రజలు ఇబ్బంది పడుతూ అక్కడినుండి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సిద్దిపేట మున్సిపాలిటీ లో సిబ్బంది ఎవరికి వారే ఏమూనా తీరే అనే లా ఉన్నారని చెప్పారు . మున్సిపల్ కమిషనర్ అందుబాటులో ఉండడం లేదు , అడిగితే నేను కమీషనర్ ని చాలా మీటింగ్స్ ఉంటాయని సిబ్బంది చెబుతున్నారని అన్నారుఇట్టి విషయం లో మేము ప్రజల పక్షాన అసి ఎల్ బి కి , కలెక్టర్ కు మరియు రాష్ట్ర మున్సిపల్ అధికారి శ్రీదేవి లను కలిసి ప్రజల పక్షాన కలిసి పని చేయకుండా , ఆఫీస్ కి రాకుండా ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతామని చెప్పారు ఇబ్బంది పడుతున్న ప్రజలకు చెప్పడం జరిగింది. ప్రభుత్వాన్ని బదనం చేసే పని లో కొందరు అధికారులు కావాలని ఇలా చేస్తున్నారన్నారు.

# ఆదాయపు పన్ను పై అవగాహన కల్గి ఉండాలి

-ఆదాయపు పన్ను శాఖ జాయింట్ సెక్రటరీ రాకేష్

సిద్ధిపేట టైమ్స్ సిద్ధిపేట టౌన్: ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని ఆదాయపు పన్ను జాయింట్ కమిషనర్ రాకేష్ సిద్ధిపేట మరియు మెదక్ జిల్లాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులతో సిద్ధిపేట కలెక్టర్ కార్యాలయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పన్నులపై అవగాహన కార్యక్రమం" అనే అంశంపై ఒక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ




ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయకపోవడం వల్ల కలిగే పరిణామాలను "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు స్క్రీన్‌పై ప్రజెంటేషన్‌తో వివరించారు. జాయింట్ కమీషనర్ కూడా ఇన్కమ్ టాక్స్ రిటర్న్ ఫైల్ చేయకపోతే వాటి పరిణామాలు వివరించారు అలాగే ఆదాయపు పన్ను కమిషనర్ (అప్పీళ్లు) ముందు అప్పీలు దాఖలు చేయడం గురించి కూడా ఆయన వివరించారు.సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చారుఅనంతరం జాయింట్ కమిషనర్ రాకేష్ జిల్లా కలెక్టర్ మను చౌదరి మరియు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. సిద్ధిపేట ఐ టి వో రమణరావు, డీసీవో నాగేశ్వర్ రావు , డిజి ఎం విశ్వేశ్వర్ ఏ జి ఎం చంద్రశేఖర్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

## వాట్సాప్ లో కొత్త మోసం.. జాగ్రత్త !

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్



సైబర్ నేరగాళ్లు వాట్సాప్ లో ఫోటో పంపి స్టెనోగ్రఫీ అనే కొత్త మోసానికి పాల్పడుతున్నారు. కావున మనం నిత్యం మన చేతిలో ఉండే ఫోన్ ద్వారా మనం కూడా ఆ మోసానికి గురయ్యే ప్రమాదం ఉంది .కాబట్టి జాగ్రత్త పడడం మంచిది రాష్ట్ర పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో పాటు చేయడం జరుగుతుంది. గ్రామాలలో జరిగే నేరగాళ్ల ద్వారా మోసపోయిన వారి ఫిర్యాదులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఉప్పరకుప్పలుగా పెరుగుతున్నాయిఅన్న విషయం మనందరికీ తెలిసినదే దానికి ఆధారంగా పోలీస్ శాఖ అధికంగా జనాన్ని చైతన్య పరచడం జరుగుతున్నప్పటికీ కూడా మనం ఉచితంగా వచ్చే వాటికి ముగ్గు చూపడం మూలంగా ప్రజలు భారీ సంఖ్యలో మోసానికి గురవుతున్నారు. అందుకోసం మనం వాట్సప్ ద్వారా ఓటిపి చెప్పమని సైబర్ నేరగాళ్లు మండలంలో కొంతమందికి అడిగినట్లు తెలిసింది .కావున వాట్సప్ వినియోగదారులు ఎవరికి ఎలాంటి ఓటిపి చెప్పకూడదని పోలీస్ శాఖ చెప్పడం జరిగింది.

## దైనందిక జీవితంలో వ్యాయామం తప్పనిసరి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

-మూడవ ఎడిషన్ హాఫ్ మారథాన్ గోడపత్రిక ఆవిష్కరించిన - కలెక్టర్, సిపి

సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట టౌన్:



సిద్దిపేట రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై సిద్దిపేట రన్నర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 27న జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ మను చౌదరి పోలీస్ కమిషనర్ అనురాధ ఆవిష్కరించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ ,చేయాలన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్నవారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు ,ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు సభ్యులు హరికృష్ణ,నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేష్, లింగారెడ్డి, శ్రవణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

-పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి డా??ఏ.చంద్రశేఖర్

సిద్దిపేట టైమ్స్ జహీరాబాద్ మే 21:

భారత మాజీ ప్రధాని, యువ భారత్ శిల్పి,రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, బుధవారం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బాధ్యులు, మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు. 21వ శతాబ్ద భారతానికి తగిన సాంకేతికత,ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి. గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు.

ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అని



వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ జీవితం, స్వప్నాలు, దేశాభివృద్ధికి చేసిన సేవలపై ప్రసంగించారు..

ఈ కార్యక్రమంలో పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, మాక్సూద్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, సామెల్, కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు హుగెల్లి రాములు, శుక్లవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్, జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, ఉదయ్ శంకర్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు అంకిత భావంతో సేవలందించాలి

- ఎమ్మెల్యే మాణిక్ రావు

సిద్దిపేట టైమ్స్ జహీరాబాద్ మే 21:

రోగులకు అంకిత భావంతో సేవలు అందించాలని జహీరాబాద్ నియోజకవర్గం శాసన సభ సభ్యులు కే మాణిక్ రావు వైద్యులకు సూచించారు. జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే మాణిక్ రావు సందర్శించి, ఆసుపత్రి లోని పలు విభాగాలను పరిశీలించారు. ఆయా వైద్య చికిత్సల కొరకు వచ్చిన రోగులతో ఎమ్మెల్యే మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులు, మాత్రలు, పూర్తిస్థాయిలో అందించక పోవడంతో బయట నుండి తెచ్చుకుంటున్నట్లు తెలిసిందని,



అలాంటి ఇబ్బందులు ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కు ఎమ్మెల్యే సూచించారు. ఇక నుండి ప్రతి నెల ఆసుపత్రిని సందర్శిస్తానని, ప్రతి విభాగాన్ని పరిశీలిస్తానని అన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రతి నెల జీతం రూపంలో తీసుకుంటున్న



డబ్బులు ప్రజల కష్టార్జితమని, అలాంటప్పుడు ప్రజలకు అంకిత భావంతో సేవలు అందించాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఎమ్మెల్యే తో పాటు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ గిరి, సిబ్బంది, బిఆర్ఎస్ తాజా మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మొహియుద్దీన్, నాయకులు బండి మోహన్ తదితరులు ఉన్నారు.

# పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలి

## - సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా అనురాధ

సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట టౌన్:

పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలనీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా అనురాధ అన్నారు

షీటీమ్, భరోసా స్నేహిత సిబ్బందితో మహిళల పిల్లల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యల గురించి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు షీటీమ్ బృందం, భరోసా సెంటర్ సిబ్బంది మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి సామాజిక రుగ్మతల గురించి గ్రామాలలో ప్రజలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు

గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు

పిల్లలతో వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకోవాలన్నారు

హాట్ స్పాట్స్ రోజుకు మూడు నాలుగు సార్లు సందర్శించాలి

హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలన్నారు మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు

ఒక్కసారి జీవితంలో తప్పక అడుగు వేస్తే జీవితం మొత్తం నాశనం అవుతుందని తెలిసే విధంగా అవగాహన కల్పించాలి అన్నారు

కొన్ని ఫోక్సో కేసుల వివరాలు యువతి యువకులకు ప్రజలకు తెలిపి అవగాహన కల్పించాలి అన్నారు

షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల



పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని ఎస్బి ఇన్స్పెక్టర్కు సూచించారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అంధాకారం లోకి నెట్టేస్తాయి.

షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని సూచించారు

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది పాల్గొన్నారు

# ధాన్యం తరలింపుకు ఏర్పాట్లు చేసిన - చైర్మన్ వెంకట్రాంరెడ్డి

సిద్దిపేట టైమ్స్ శివ్వంపేట్

అకాల వర్షాలతో రైతులు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి ధాన్యాన్ని తరలించడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు శివంపేట ప్యాక్స్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి పేర్కొన్నారు. పది రోజులుగా నిర్విరామంగా ప్రతిరోజు వర్షం కురుస్తుండడంతో రైతులు ఆరబెట్టిన ధాన్యం సైతం వర్షానికి తడుస్తూ, మొలకలు వస్తున్నాయి. దీంతో అన్నదాతలు చేసేదేమీ లేక లబోదిబోమంటున్నారు. ధాన్యాన్ని సక్రమంగా తరలించడం లేదని ఆవేదన చెందుతూ మూడు రోజుల క్రితం మండల కేంద్రమైన శివంపేటలో రైతులు రాస్తారోకో చేపట్టారు. దీంతో సొసైటీ పాలకమండలి స్పందించింది. బుధవారం పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సొసైటీ సీఈవో మధు యాదవ్ శివంపేట గ్రామంలో అకాల వర్షం కారణంగా రైతులకు ఇబ్బంది అవుతుందని గుర్తించి, ఈ కేంద్రంలో ఉన్న లేబర్ నే కాకుండా ఇతర గ్రామాలలో ఉన్న హమాలీలను తీసుకువచ్చి శివంపేట కేంద్రంలో ఉన్న వరి ధాన్యాన్ని ట్రాక్టర్ల, లారీలో ధాన్యాన్ని లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించారు.



# రేపు హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి గుడికి దీపాలంకరణ తో ఏర్పాట్లు



సిద్దిపేట టైమ్స్ శివంపేట్

మెదక్ జిల్లాలో శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల చాకరీ మెట్లలో ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఈవో సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఆంజనేయస్వామి ఆలయానికి విద్యుత్ దీపాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఉత్తమ సేవలలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ ర్యాంకు



సిద్దిపేట టైమ్స్, తూప్రాన్ :-

సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలు అందించడం తో తూప్రాన్ పోలీస్ స్టేషన్ 4 వ స్థానం లో నిలిచింది. ఇందుకు గాను బుధవారం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ స్టేషన్ లలో మెదక్ జిల్లా నుండి రెండు పోలీస్ స్టేషన్ లు నర్సాపూర్ మొదటి స్థానం లో నిలవగా,తూప్రాన్ పోలీస్ స్టేషన్ 4వ స్థానం లో నిలించింది. డీజీపీ జితేందర్ చేతుల మీదుగా ధ్రువ పత్రాన్ని ఎస్ఐ శివానందం అందుకున్నారు.అదే విదంగా పోక్సో కేసులో తక్కువ సమయంలో ఛార్జ్ షిట్ లు పూర్తి చేసినందున డిఎస్పి వెంకట్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం లో నిలిచి అదనపు డీజీపీ అనిల్ కుమార్ చేతుల మీదుగా ధ్రువ పత్రాన్ని అందుకున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవాలలో పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ..



## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు సిద్దిపేట ప్రజల పై ఉండాలి.. సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ..

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేటబీ మే 21

సిద్దిపేట పట్టణం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ స్వర్ణోత్సవాల లో కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. స్వామి వారి సేవలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ శ్రీ వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ వెంకటేశ్వర ఆలయం నకు ధ్యాన మందిరానికి 25లక్షలు, అన్న దాన సత్రానికి 35లక్షలు రూపాయలు ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కృషి తో మంజూరు చేపియడం జరిగిందని తెలిపారు. ఈ ఉత్సవాలకు శ్రీ శ్రీ శ్రీ త్రిందండి చిన్న జీయర్ స్వామి హాజరై భక్తుల కు అనుగ్రహ ప్రవచనాలు ఇవ్వడం సంతోష కరమణి, వారం రోజులపాటు ఈ ఉత్సవాలు జరగటం సంతోష కరమణి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి టీపీసీసీ యూత్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కొత్త మహిపాల్ రెడ్డి, మహేందర్, ఆలయ పాలక కమిటీ సభ్యులు పూజల బాలకృష్ణ పాణ్యల మనోహర్ రెడ్డి, సంతోషి,దాస శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఉప్పెరెట్ల సంతోష,వాహబ్, అజమాత్, ప్రవీను తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ స్వామి, సాయిబాబ విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు సిద్ధం



సిద్దిపేట టైమ్స్ శివ్వంపేట్

శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో స్థాపించిన శ్రీగురు పీఠంలో దత్తాత్రేయ స్వామి, షిరిడి సాయిబాబా మందిరాల్లో జూన్ 3నుంచి 5తేదీల్లో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు శ్రీ గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం శ్రీ గురు పీఠంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 4న జాలాది వాసం దాన్యాధివాసం ఉదయం 11గంటలకు రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సాయి ఉపాసకులు మైనంపాటి ప్రసాద్ దివ్య సందేశము ఉంటుందన్నారు. 5న 7:40 కి విగ్రహ ప్రతిష్ట అననంతరం విశ్వ యోగి విశ్వంజీ స్వామి దివ్య ప్రసంగం ఉంటుందన్నారు. షిరిడి సాయిబాబా స్వయంగా లక్ష్మీబాయికి అందించిన 9 నాణేలను 5న షిరిడి నుంచి ఇక్కడికి తీసుకువాస్తున్నారని తెలిపారు. సాయి తత్వాన్ని తెలుసు కోవడానికి భక్తులందరూ రావాలని కోరారు.





# ఆధ్యాత్మిక సౌరభాలకు కేరాఫ్ సిద్ధిపేట

**- చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు సిద్ధిపేటపై ఉండాలి**
**- ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి**
**- మాజీ మంత్రి హరీశ్ రావు**
**- సిద్ధిపేటలో వైభవంగా వేంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవ వేడుకలు**









సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేట ప్రతినిధి మే21

ఆధ్యాత్మిక సౌరభాలకు కేరాఫ్ సిద్ధిపేట అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కొనియాడారు. సిద్ధిపేటలోని వేంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. స్వర్ణోత్సవాల్లో భాగంగా బుధవారం చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో సుదర్శన నారసింహ ఇష్టి వేద పండితులు కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్యారాధన, సేవాకాలం, బాలభోగం, ద్వారతోరణ పూజ, చతుస్థానార్చన, నిత్య హోమం, మూల మంత్ర హవనములు, పూర్ణహుతి, బలి హరణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీనివాస ధ్యాన మందిరంలో చిన్న జీయర్ స్వామి తీర్థ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్థ శతబ్దపు... స్వర్ణోత్సవాలకు తమ ఆహ్వానం మేరకు విచ్చేసిన చిన్న జీయర్ స్వామి వారి పాదపద్మములకు నమస్కారాలు తెలిపారు. స్వామి వారి తో తమకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. ఈ ఆలయ 50 ఉత్సవ సందర్భం తాను వారితో పాటు పాలు పంచుకోవడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ ఆలయాన్ని 75 లో పెద్ద జీయర్ గారి పర్యవేక్షణ లో ప్రతిష్ట చేసుకున్నామని గుర్తు చేశారు. 91లో రాజగోపురం చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ లో చేసుకున్నామని, మళ్ళీ ఈ స్వర్ణోత్సవాలు చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణ లో జరుగుతుండడం అందరి అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఒక ఆలయాన్ని ప్రారంభించి నిరాటంకంగా 50 సంవత్సరాల పాటు నిత్య పూజలు చేయడం ఆషామాషీ విషయం కాదని ఆయన అన్నారు.ఆ ఏడుకొండల వెంకన్న స్వామి కృపాకటాక్షాల వల్లే ఇది సాధ్యమైందన్నారు. చిన్న జీయర్ స్వామి వారి రాకతో ఈ ఆలయం పునీతమైందని, వారి రాకతో ఈ ఆలయం శతాబ్ది వేడుకల దిశగా ముందుకెళ్తోందని అన్నారు. అన్నదాన సత్రానికి అవసరమైన 5000 చదరపు అడుగుల గ్రానైట్ ని 15రోజుల్లో ఏర్పాటు చేస్తానని హరీశ్ రావు హామీనిచ్చారు. భక్తి మార్గాన్ని మించిన మార్గం ఇంకొకటి లేదని, భగవంతుని సేవలో ఉండడం ద్వారా ఎంతో మనసు తేలికవుతుందని అన్నారు. జీవితంలో ఎంత ఎత్తు ఎదిగిన, ఎంత సంపాదించిన దొరకని తృప్తి, ఆనందం దేవుని సేవలో లభిస్తుందని అన్నారు. దానాలకైనా, ధార్మిక కార్యక్రమాలకైనా ఎప్పుడు ముందుండే వాళ్ళు సిద్ధిపేట బిడ్డలు అని, 108 దివ్య దేశాలను చూడాలంటే ఆర్థికంగా కానీ అలాంటి నమూనాలను ఆయన ఆశ్రమంలో మనకు దర్శనం కలిగించే భాగ్యాన్ని మనకు చిన్నజీయర్ కల్పించారని ఆయన అన్నారు. చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు ఎళ్లవేలల సిద్ధిపేటపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు చెప్పారు. స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సిద్ధిపేట వెంకటేశ్వర స్వామికి స్వర్ణ కిరీటాన్ని చేయించుకున్నామని, ఇందులో మనందరి భాగస్వామ్యం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని సూచించారు. చిన్న జీయర్ స్వామి మాటలు భగవద్గీతను చదివినట్లుగా, ఒక రామాయణాన్ని విన్నట్లుగా ఉంటుందన్నారు. వారి అనుగ్రహా భాషణం... దైవ అనుగ్రహం తో సమానమని కొనియాడారు.

